


పాతసినిమాలకు సంబంధించిన విశేషాలు.. నటీనటుల గురించి, సినిమాల గురించి, సాంకేతిక నిపుణుల గురించి.. వగైరా..వగైరా. ప్రతినెలా ఓసారి అలనాటి సినీరంగంలోకి తొంగిచూద్దాం

# చిత్రపు నారాయణ మూర్తి

## (విజయచిత్ర – 1967, ఏప్రిల్ సంచిక నుంచీ)



చిత్రపు నారాయణమూర్తి

ఒక్కొక్క మనిషిలో ఒక్కొక్క శక్తి వుంటుంది. ఆ శక్తి సాధారణంగా 'వంశాచారం'లా వస్తూ వుంటుంది. అయితే తండ్రి గొప్ప కళాకారుడయినా—పిల్లలు కాకపోవడమూ కద్దు; తండ్రిలో ఆ తృష్ణ లేకపోయినా—పిల్లలకు అలవడడమూ కద్దు. చిత్రపు నారాయణ

ఆ సంస్థలో పాల్గొనేవారు. నారాయణమూర్తిగారు ఆ నాటకాల్లో పాత్రలు ధరించటమే కాకుండా నాటకాలను డైరెక్టు చేసేవారు; నటులకు తర్ఫీదు ఇచ్చేవారు. అలా వుండగా, ఆయనకు కావలసిన 'సబ్జెక్టు' కోసమని—ఆయన విజయనగరం మహారాజా వారి కళాశాలకు వెళ్ళవలసివచ్చింది.

ఒక్కొక్క మనిషిలో ఒక్కొక్క శక్తి వుంటుంది. ఆ శక్తి సాధారణంగా 'వంశాచారం' లా వస్తూ వుంటుంది. అయితే తండ్రి గొప్ప కళాకారుడయినా – పిల్లలు కాకపోవడమూ కద్దు; తండ్రిలో ఆ తృష్ణ లేకపోయినా – పిల్లలకు అలవడడమూ కద్దు. చిత్రపు నారాయణ మూర్తి గారు ఈ రెండో కోవకు చెందిన వారు. ఆయన తండ్రి గారు సీతారామయ్యగారు. బందరు చుట్టుపట్ల వుండే కొన్ని గ్రామాలకు కరణం. ఆ వుద్యోగం మినహా ఆయనకు వేరే వ్యాపకం ఏమీ వుండేది కాదు. నాటకాలు ఆడడంలో గాని, కనీసం చూడడంలో ఆసక్తి గాని ఆయనకు వుండేది కాదు. కాని – ఆయనకు జన్మించిన తొమ్మండుగురు మగపిల్లలకూ కాస్తో కూస్తో ఆ సాంగత్యం కలిగింది. ఉన్న ఆస్తిని అందరికీ పంచి పెట్టి – సీతారామయ్యగారు 1916లో కాలం చేశారు.

సీతారామయ్యగారికి 'ఏడవ అబ్బాయి' అయిన నారాయణమూర్తిగారి చదువు బందరులో సాగింది. చిన్నతనం నుంచీ ఆయనకు నాటకాల మీద ఆసక్తి వున్నా – స్కూలుఫైనలు చదువుకోచ్చే సరికిగాని, అది ఫలించలేదు. నాటకాల్లో చిన్న చిన్న పాత్రలు ధరించడంతో ప్రారంభమైన ఆ 'కళాతృష్ణ' నాటకాలను ఆడించడానికీ, నాటక సంస్థ నడిపించడానికీ కారణమైంది. నేషనల్ థియేటర్స్ అనే నాటక సంస్థను స్థాపించి

చాలా నాటకాలు ఆడారు. 'కాళిదాసు', 'లవకుశ' 'మార్కండేయ' 'మేవాడపతనం' మొదలైన ప్రఖ్యాతిగన్న నాటకాలన్నింటినీ ఆ సంస్థ ప్రదర్శించింది. నేషనల్ థియేటర్స్ – ఔత్సాహిక సమాజం. లాయర్లు, డాక్టర్లు, విద్యావంతులూ – ఆ సంస్థలో పాల్గొనేవారు. నారాయణమూర్తిగారు ఆ నాటకాల్లో పాత్రలు ధరించటమే కాకుండా నాటకాలను డైరెక్టు చేసేవారు; నటులకు తర్ఫీదు ఇచ్చేవారు. అలా వుండగా, ఆయనకు కావలసిన 'సబ్జెక్టులు' కోసమని – ఆయన విజయనగరం మహారాజా వారి కళాశాలకు వెళ్ళవలసివచ్చింది. అక్కడ బి. ఏ. చదివి, 1928 లో పట్టభద్రులయ్యారు. తర్వాత ఇంజనీరింగ్ చదవడానికి నారాయణమూర్తిగారి ప్రయత్నాలు చేశారు గాని, సీటు లభించలేదు. కలత్తా వెళ్ళిన ఒక సంవత్సరం పాటు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివారు. నారాయణమూర్తిగారి కుటుంబంలో అప్పటికప్పుడే డబ్బుకు 'కటకట' ఏర్పడింది. ఇంటి నుంచి డబ్బు తెప్పించుకుని, కలత్తాలో మకాం పెట్టి చదువుకోడానికి వీలైనంత పరిస్థితులు లేకపోయాయి. నారాయణమూర్తిగారు కలకత్తా నుంచి మచిలీపట్నం వచ్చేసి – విద్యార్థులకు 'ట్యూషన్స్' చెప్పడం ప్రారంభించారు. ఏ వూళ్ళో వున్నా, ఏ చదువు చదువుతున్నా నాటక కళ పట్ల ఆయనకుండే శ్రద్ధ మాత్రం తగ్గలేదు. ఏదో ఒక రూపాన ఆ ఉత్సాహం కొనసాగుతూనే వుండేది. విద్యార్థులకు ట్యూషన్స్ చెబుతూ కాలక్షేపం చేస్తూనే – ఆయన యమ్. ఏ. కు చదివారు. అయితే పరీక్షకు వెళ్లడానికి మాత్రం అవకాశం కలగలేదు. ఆయన ట్యూషన్స్ చెప్పే విద్యార్థులలో ఒక విద్యార్థి – పి. వి. దాసుగారి అబ్బాయి. పి. వి. దాసుగారు అప్పుడే మద్రాసులో 'వేల్ పిక్చర్స్' స్థాపించారు. వారి అబ్బాయికి ట్యూషన్ చెప్పడం ద్వారా – పి. వి. దాసుగారితో పరిచయం కలిగింది నారాయణమూర్తిగారికి. నారాయణమూర్తిగారి తమ్ముడు నరసింహారావుగారికి కూడా చిన్నతనం నుంచీ ఈ కళ పట్ల శ్రద్ధ వుండడంచేత, ఆయన చిత్రాల్లో ప్రవేశించారు. చిత్రపు నరసింహారావుగారు నారాయణమూర్తి కంటె ఏణ్ణర్ధం చిన్న. మొదటి తెలుగు చిత్రం 'భక్త ప్రహ్లాద' కు నరసింహారావుగారు అసిస్టెంటుగా పని చేశారు. ఆ చిత్రంలో ఆయన బ్రహ్మ పాత్రనూ, గురువు పాత్రనూ కూడా ధరించారు.

చిత్రపురి కుటుంబానికి బందరులో నేషనల్ ప్రెస్ అనే ప్రింటింగ్ ప్రెస్ వున్నది. వూళ్ళో వున్న సినిమా థియేటర్ల కరపత్రాలన్నీ ఆ ప్రెస్సులోనే అచ్చయేవి. ఆ కారణంగా ఆ థియేటర్లన్నింటిలోకి నారాయణమూర్తిగారికి ఉచిత ప్రవేశం వుండేది. పి. వి. దాసుగారి థియేటరయిన మినర్వాకయితే సరేసరి! అలా వుండడం వల్ల – నారాయణమూర్తిగారు వీలున్నపుడల్లా చిత్రాలు చూసేవారు. చూసిన చిత్రాన్నే మళ్ళీ మళ్ళీ చూసేవారు. చూసిన తర్వాత, ఇంటికొచ్చి – దాని మీద చర్చించుకునే వారు. కథ ఎలా నడిపాడు? అక్కడ ఆ దృశ్యం ఎందుకు పెట్టాడు? ఆ షాటు ఎలా తీశాడు? ఏ చిత్రం చక్కగా వుంది? దానికి కారణం ఏమిటి – ఇలాంటి విషయాలన్నింటినీ తానే చర్చించుకుంటూ, నోటు తయారు చేసుకునేవారు. అలా ఆయనకు ఆ ఉత్సాహం బాగా ప్రబలింది.

పి.వి. దాసు గారికి చిత్రపు నరసింహారావుగారికీ వున్న పరిచయం వల్ల – దాసుగారి మొదటి చిత్రం సీతాకల్యాణాన్ని నరసింహారావుగారు డైరెక్టు చేశారు. తనకున్న ఉత్సాహంతో నారాయణమూర్తిగారు అప్పుడే చిత్రపరిశ్రమలో ప్రవేశించారు. తమ్ముడు నరసింహారావుగారి దగ్గర అన్న నారాయణమూర్తిగారు అసిస్టెంటు! ఆ టెక్నికల్ వుద్యోగం కాక – ఆయన వేల్ పిక్చర్స్ వారి 'లాడ్జి' మేనేజరుగా కూడా వుండేవారు. అసిస్టెంటు డైరెక్టరు ఉద్యోగం చక్కగానే వున్నా, 'లాడ్జి' మేనేజరు ఉద్యోగం మాత్రం చిక్కుగానే వుండేది. ఒకరి మీద అభిమానం చూపిస్తే, మరొకరి మీద నిర్దయగా వుంటున్నారని – ఫిర్యాదులు వెళ్ళేవి. అవి సహించలేక నారాయణమూర్తిగారు 'సీతాకళ్యాణం' కాగానే వేల్ పిక్చర్స్ లోంచి బయటకు వచ్చేశారు.

ఆ రావడం రావడం అందుకు చేరుకుని, మళ్ళీ ట్యూషన్లు చెప్పడం ఆరంభించాడు. వేల్ పిక్చర్స్ లో అసిస్టెంటుగా పని చేసిన అనుభవంతో ఆయనలోని కళాతృష్ణ ద్విగుణీకృతమైంది. కథను తయారుచేసుకుని, నాటకాలు రాయడం కూడా సాగించారు. ఆ నాటకాలను 'తెరమీద' ప్రదర్శించే విధానాలను కూడా తయారు చేసుకునేవారు. నాటకాలను ప్రదర్శించడంతో పాటు సినిమా పరిజ్ఞానాన్ని కూడా ఆయన బాగా అవగాహన చేసుకున్నాడు.

1936 లో శ్రీ రామాఫిల్మ్సువారు 'సతీతులసి' చిత్రాన్ని తలపెట్టి – చిత్రపు నరసింహారావుగారిని దర్శకునిగా తీసుకున్నారు. అప్పుడు నారాయణమూర్తిగారు వచ్చి ఆ సంస్థలో సహాయ దర్శకుడిగా చేరారు. ఈసారి 'ఎడిటింగ్' శాఖలో కూడా ఆయన అసిస్టెంటుగా చేశారు. తర్వాత నరసింహారావుగారు 'మోహినీ రుక్మాంగద' చిత్రాన్ని డైరెక్టు చెయ్యగా, అక్కడ పని చేశారు నారాయణమూర్తిగారు. 'మోహినీ రుక్మాంగద' లో స్వతంత్రంగా కొన్ని దృశ్యాలను చిత్రీకరించే అవకాశం కలిగింది – నారాయణమూర్తిగారికి.

1937 లో మీర్జాపురం రాజావారు జయాఫిల్మ్సు స్థాపించి, 'కృష్ణజరాసంధ' ప్రారంభించారు. ఆ చిత్రానికి నారాయణమూర్తిగారు ఎడిటరయినారు– మామూలు అసిస్టెంటు వుద్యోగంకాక.

శ్రీ రామా ఫిల్మ్సు ద్వారా నారాయణమూర్తి గారికీ ఘంటసాల బలరామయ్యగారికి ఏర్పడిన పరిచయంతో, బలరామయ్యగారు కుబేరా పిక్చర్స్ ను స్థాపించడంతో వారి మొదటి చిత్రం – "భక్త మార్కండేయ" ను నారాయణమూర్తిగారు డైరక్టు చేశారు. వేమూరి గగ్గయ్య, సీనియర్ శ్రీరంజని, జి, యన్. స్వామి ఈ చిత్రంలో నటించారు. దర్శకునిగా అదే వారి తొలి చిత్రం. ఈ చిత్రం నుంచీ, తాను డైరక్టు చేసిన ప్రతి చిత్రానికీ 'ఎడిటింగ్' కూడా తానే చేస్తూ వచ్చారు. (కళ్ళకు కలిగిన అనారోగ్యం వల్ల ఆ మధ్య నుంచీ ఎడిటింగ్ చెయ్యడం మానుకున్నారు). 'మార్కండేయ' చిత్రం విజయవంతమైంది. దర్శకునిగా నారాయణమూర్తిగారికి మంచి పేరొచ్చింది. తిరిగి కుబేరావారు ప్రారంభించిన 'మైరావణ' చిత్రాన్ని కూడా నారాయణమూర్తిగారు డైరక్టు చేశారు. గగ్గయ్య, కాంచనమాల మున్నగు వారు నటించిన ఈ చిత్రం, చాలా విజయవంతమైంది.

1940లో ఆయన జయా పిల్మ్సులో చేరారు. అప్పట్నుంచీ శోభనాచల స్టూడియోగా జయా పిల్మ్సు మారింది. మీర్జాపురం రాజా అధిపతి. వారి నిర్మించిన 'భక్త ప్రహ్లాద' 'దక్షయజ్ఞం' చిత్రాలను నారాయణమూర్తిగారు డైరక్టు చేశారు. 'ప్రహ్లాద', 'దక్షయజ్ఞం' ఏకకాలంలోనే సాగాయి. ఒక రోజు 'ప్రహ్లాద', షూటింగూ, రెండో రోజు 'దక్షయజ్ఞం' షూటింగూ సాగేవి. 'ప్రహ్లాద' లో జి. వరలక్ష్మి ప్రహ్లాదుడిగానూ, గగ్గయ్య హిరణ్యకశిపుడిగాఅనూ నటించారు; 'దక్షయజ్ఞం' లో గగ్గయ్య, కృష్ణవేణి – నటించారు.

ఆ తర్వాత యుద్ధం వచ్చింది. అంతా మద్రాసు ఖాళీ చెయ్యవలసి వచ్చింది. నారాయణమూర్తిగారు విజయవాడ వచ్చి ఏడాదిపాటు కాలక్షేపం చేశారు. 1944 లో మళ్ళీ శోభనాచల స్టూడియో పని ప్రారంభించింది. "భీష్మ" చిత్ర నిర్మాణాన్ని తలపెట్టి – వారు నారాయణమూర్తిగారిని దర్శకునిగా అహ్వానించారు. నారాయణమూర్తిగారూ, మీర్జాపురం రాజావారూ శోభనాచల స్టూడియోను బాగా మార్పు చేశారు. కొన్ని కొత్త సౌకర్యాలు వెలిశాయి. 'భీష్మ'లో భీష్మునిగా గౌరీనాధశాస్త్రి నటించారు.

'భీష్మ' తర్వాత – నారాయణమూర్తిగారు నిర్మాతగా మారారు. వెంకట్రామా పిక్చర్స్ అనే సంస్థను స్థాపించి – 'బ్రహ్మరధం' చిత్రాన్ని నిర్మించి, డైరక్టు చేశారు. ఆ చిత్రం బాగానే నడిచింది. అయితే 'ఘటన' బాగులేకపోవడం వల్ల, ఆ తర్వాత ప్రింటు కోసం ఇచ్చిన ఆ చిత్రం నెగెటివ్ – లేబరేటరీలో అగ్ని ప్రమాదానికి ఆహుతయిపోయి, మొత్తం దగ్ధం అయిపోయింది! ముందు వేసుకున్న 16 ప్రింటులూ నడిచి, నడిచి అరిగి, చిరిగి పాతబడిపోయాయి. ఆ చిత్రానికి వెచ్చించిన ధనమయితే వచ్చింది గాని – లాభం మాత్రం ఏమీ రాలేదు. 'నా రాత బాగాలేదు' అని నారాయణమూర్తిగారు విచారించి, మళ్ళీ నిర్మాతగా పుంజుకోలేక పోయినాను.

తర్వాత శోభనాచలవారి 'మదాలస' చిత్రాన్ని డైరక్టు చేశారు. మీర్జాపురం రాజావారు తానే దర్శకత్వం వహించాలనుకున్నాను. నారాయణమూర్తిగారు సంపూర్ణ సహకారంతో ఆయన 'కీలుగుర్రం' 'తిలోత్తమ' చిత్రాలను డైరక్టు చేశారు. 'మాయక్కుదిరై' అన్న పేరుతో 'కీలుగుర్రం' చిత్రాన్ని తలిళంలోకి 'డబ్' చేశారు. తమిళ భాషలోకి డబ్ కాబడిన మొటి చిత్రం అది. 'కీలుగుర్రం' ఎలాంటి ఘన విజయం సాధించిందో, 'మాయక్కుదిరై' కూడా సాధించింది.

'తిలోత్తమ' రెండు భాషలలోనూ నిర్మించారు. తిలోత్తమ నిర్మాణకాలంలో ఆయన క్షుణ్ణంగా తమిళం నేర్చుకున్నాను. ఆ సమయంలోనే అశోకా పిక్చర్స్ వారు – వారి తమిళ చిత్రం 'ఎన్ తంగై' ని డైరక్టు చెయ్యమని, నారాయణమూర్తి గారిని కోరడం, వారు డైరక్టు చెయ్యడం జరిగాయి. ఆ చిత్రం ఘన విజయం సాధించడంతో ఆ సంస్థవారే, నారాయణమూర్తిగారి దర్శకత్వంలోనే "నా చెల్లెలు" ను నిర్మించారు. అది కూడా విజయవంతమైంది.

తర్వాత, 'ఎదిర్ షారాదదు' 'పత్నీ దైవం' 'మనమాలై' 'దైవమేతునై' "అన్నైయిన్ ఆణై" 'నాన్ వళర్త తంగై' 'చిత్తూర్ రాణి పద్మిని' మున్నగు తమిళ చిత్రాలను ఆయన డైరక్టు చేశారు. వీటిల్లో 'ఎదిర్ షారాదదు' 'అన్నైయిన్ ఆణై' చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు లభించాయి. మధ్యలో ఏ. వి. యమ్. వారి 'నాగులచవితి' 'ఆదర్శసతి' (కన్నడం) గాయత్రీ వారి 'కృష్ణ కుచేల' చిత్రాలను డైరక్టు చేశారు.

'చిత్తూర్ రాణి పద్మిని' చిత్రం హిందూ ముసల్మానుల మధ్య తగాయిదాగల చిత్రాం. చరిత్రలో వున్నది చిత్రీకరించినా ఆ చిత్రంలోని సుమారు నాలుగు రీళ్ళు సెన్సారు కత్తెరకు బలయినాయి. తిరిగి అవన్నీ రీషూట్ చేసుకోవడానికి వ్యవధి లేదు – నిర్మాతకు స్తోమతలేదు. దాంతో అలాగే విడుదలయిన ఆ చిత్రం దెబ్బ తిన్నది. చిత్రమంతా అగమ్యంగా వున్నదని అంతా విమర్శించారు – అసలు కారణం తెలియక.

1963 లో నారాయణమూర్తిగారి రెండో అబ్బాయి చనిపోవడంతో, ఆయన మనసు వికలమైంది. రెండేళ్ళపాటు ఆయన ఏ పనీ చెయ్యలేకపోయారు.

1965లో ఆయన ఏ. వి. యమ్. వారి 'భక్తప్రహ్లాద' ను చేపట్టారు. ఆ చిత్రాన్ని తమిళంలో కూడా ఆయన డైరక్టు చేస్తున్నారు. తమిళ ప్రతి కొద్ది రోజుల్లో విడుదల కానున్నది.

"నాటి ప్రహ్లాదకూ నేటి ప్రహ్లాదకూ కథాగమనంలో పెద్ద తేడా ఏమీ లేదు. ఐతే, ఇప్పుడు టెక్నికల్ సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందాయి. పైగా ఇది కలర్ చిత్రం. ట్రిక్ షాటు తీసేందుకుగాని, మరొకందుకుగాని, చాలా సౌకర్యాలున్నాయి." అన్నారు నారాయణమూర్తిగారు. ఆయనకు వేదాంతంలో మంచి నమ్మకం వున్నది. వేదాంతపరమైన సంభాషణలు – ఆయన చిత్రాల్లో అక్కడక్కడ వినిపిస్తూ వుంటాయి.

"భారతజాతిని ప్రతిబింబించే చిత్రాలు నిర్మాణం కావాలని నా వాంఛ. భారత స్త్రీని గురించీ, భారతీయులు గురించే చెప్పే ఒక చిత్రాన్ని నిర్మించాలని నా ఆశ. ఆ ఆశ ఫలించడం కోసం ఎదురు చూస్తున్నాము. నాకేమీ పేరు గాని, ప్రఖ్యాతిగాని అక్కర్లేదు. అలాంటి చిత్రాన్ని విదేశీయులు చూసి – "ఇదా భారతదేశం!" అనుకోవాలి. అలాగే 'తెలుగుతనం' గల చిత్రాలు కూడా రావాలి. చలన చిత్ర కథ – మొదట్నుంచీ చకచకా నడవాలన్నదే నా సూత్రం. నేను ప్రతి విషయం తెలుసుకుంటాను. నాకు తెలియని విషయాలు, తెలిసిన వారిని అడిగి తెలుసుకుంటాను. 'ఒరిజినల్' గా వుండాలని నా అభిప్రాయం. చిత్ర దర్శకునికి నిర్మాత సహకారం ఎంతో అవసరం. ఎంతటి దర్శకుడైనా సరే, నిర్మాత సహకారం లేకపోతే ఏమీ చెయ్యలేడు." అన్నారు ఆయన.

'చలన చిత్రపు' నారాయణమూర్తిగారికి ఇప్పుడు 58 సంవత్సరాలు. వారి పెద్దబ్బాయి – శ్యామ్ సుందర్ యమ్. ఏ. చదువుకున్నారు. కొంతకాలం తండ్రి దగ్గరే సహాయ దర్శకుడిగా పని చేశారు. ఇప్పుడు 'ఆర్వో ఫిల్మ్స్' లో అసిస్టెంటు సెక్రటరీగా పని చేస్తున్నారు. తతిమ్మా పిల్లలంతా చదువుకుంటున్నారు.

★★★

COMMENTS